లేనందువల్ల వారు తిరిగి బస్తీలకు వచ్చే ప్రమాదం పర్వడింది. వారికి ఉపాధి కల్పించవలసిన అవసరం ఎంతైనా వుంది. కనుక పారిశ్రామికంగా అభివృద్ధిని సాధించినప్పుడే ఆ సమస్యను పరిష్కారం చేసుకునేదానికి అవకాశం వుంటుంది, మనం ఏ పారిశ్రామికాభివృద్ధి సాధించాలన్నా పరిశ్రమలు పెరగడానికి కావలసినటువంటి యిన్‌ఫ్రాస్ట్రక్చర్ ముఖ్యము. దానిలో ప్రధానంగా కేపిటల్ మాట చెప్పవలసి వచ్చినప్పుడు ఎలక్ట్రిసిటీ చాలా ముఖ్యమైన పాత్రను నిర్వహిస్తుంది, ఎలక్ట్రిసిటీ చార్జెస్ యీ విధంగా వుంటే మనం రాష్ట్రములో పారిశ్రామికాభివృద్ధి సాధిస్తామనుకోవడం అబద్ధం అవుతుంది, పవరు యింటెన్సివ్ యిండస్ట్రీస్‌ను దృష్టిలో పెట్టుకొని చూస్తే పవరులో ఒక పైస తేడా వుంటే కొన్ని పరిశ్రమల్లో నెలకు ఒక లక్ష రూపాయల తేడా వచ్చే అవకాశం వుంది, మైసూరుతో పోల్చి చూస్తే ఒక్కొక్క యూనిట్‌కు 8, 9 పైసల తేడా వుంటే సంవత్సరానికి టి రూపాయల తేడా ఒక పవరులోనే ఉన్నప్పుడు ఏ పారిశ్రామికవేత్తనో మన రాష్ట్రానికి వచ్చి యిక్కడ పరిశ్రమలు పెడుతాడని ఆశించడం నిరాశ కలిగించే విషయంగా వుంటుంది. ఏ పరిశ్రమ పెడుతామనుకున్నప్పటికి అందులో లాభం సంపాదించాలనే ఎలిమెంట్ వుంటుంది, దానికి అవకాశం కలిగినప్పుడే యింకొక రాష్ట్రానికి పోయే బదులు మన రాష్ట్రానికి వస్తారు, యీ రేటులో తగించకుండా ఆ విధంగా వుంచివప్పుడు బయట నుండి పరిశ్రమలను ఎట్రాక్ట్ చేయలేమనే విషయాన్ని గమనించాలి, ఎలక్ట్రిసిటీ బోర్డును ఎటానమస్ బోర్డుగా చేసి వుత్పత్తిలో అయ్యే ఖర్చులను పరిశ్రమల మీద వసూలు చేసుకోండి అని చెప్పినన్ని రోజులు యీ రేటును తగ్గించలేరు. అది తగ్గించినంత వరకు పరిశ్రమల అభివృద్ధికి అవకాశం లేదు, పారిశ్రామికంగా అభివృద్ధిని సాధించుకోడానికి అందులో వుండే క్యుములేటివ్ ఎఫెక్ట్‌ను దృష్టిలో పెట్టుకున్నప్పుడు, సేల్స్‌టాక్స్ రూపేణ ఎక్సయిజు రూపేణ, వుద్యోగాల వుపాధి కల్పన రూపేణ, ఒక ప్రాంతానికి వచ్చే అభివృద్ధిని దృష్టిలో పెట్టుకున్నప్పుడు అపరపక్షమైతే సబ్సిడీ ద్వారా గాని లేక డెలిబరేట్‌గా ఆ రేటును తగించి అయినా చేయాలని, దాని ద్వారా వచ్చేటటువంటి నష్టాన్ని యీ వచ్చేటటువంటి లాభము ద్వారా పూర్తి చేసుకోడానికి ప్రయత్నం చేయాలి, ఈ ఎలక్ట్రిసిటీ బోర్డునే దృష్టిలో పెట్టుకొని దానిని లాభములో నడిపించాలని దృష్టితో పోతే, ఆ యిన్‌ఫ్రాస్ట్రక్చర్ లేనప్పుడు రాష్ట్రానికి పారిశ్రామికంగా నష్టపోయే ప్రమాదం వుంది. కాబట్టి ప్రభుత్వం ఈ విషయాలు గమనించాలి. కేపిటల్ విషయంలో చూసినట్లయితే [illegible] ఫైనాన్సియల్ రిసోర్సెస్‌ను మొబిలైజేషన్‌లో చూస్తే [illegible] వుంటూరది, ఫైనాన్సియల్ రిసోర్సెస్‌కు వచ్చినట్లయితే [illegible] చేయడానికి మీకు చేతనైనంత వరకు [illegible] మీకు వుంది. ఇండస్ట్రీయల్ [illegible] రూపేణా ఎక్సయిజు రూపేణా యిండస్ట్రియల్ [illegible] సాధించడానికి [illegible]

అవసరమైతే ప్రభుత్వం నేరుగా జోక్యం కల్గించుకొని ఆ అప్లికేషన్లు అన్నింటిని త్వరగా ప్రాసెస్ చేసి సాంక్షన్ చేయడం చాలా ముఖ్యం. గ్రామాలలో వున్న టువంటి కేపిటల్ గాని పట్టణాలలో వున్న కేపిటల్ గాని పోగు చేయవలసిన అవసరం వుంది. దానికి యింటెన్సివ్ కేంపైన్ జరుగుతున్న మాట నిజమే. రాష్ట్రం మొత్తం మీద కొన్ని వేల యిండస్ట్రీస్‌ను ఐడెంటిఫై చేయడం, ఎంటర్‌ప్రిన్యూర్స్‌ను సెలక్ట్ చేయడం జరిగిందనే మాట వాస్తవం. అయితే ఎంత సింపుల్‌ఫై చేశామనుకున్నా జరుగుతున్నటువంటి జాప్యం—లైసెన్సు తీసుకొని యిండస్ట్రీ పెడుతామని వచ్చేవారిపట్ల మన డిపార్టుమెంటు చూపిస్తున్నటువంటి పద్ధతిగాని చేస్తున్నటువంటి సహాయం గాని ఏ విధంగాను పోత్సాహకరంగా వుండడం లేదని గమనించవలసి వుంటుంది. యీ వాడు వ్యవసాయం చేసుకునేవారు, పల్లెటూళ్ళ నుండి వచ్చినటువంటి వారి మనస్తత్వం ఒక యిండస్ట్రీయలిస్టుకు వుండే మనస్తత్వం వుండదు, రూపాయలు వడ్డీకి యిచ్చుకొని 24 పర్సంటు వడ్డీ సంవత్సరానికి సంపాదించవచ్చని వారికి వుండే దృష్టిని మరల్చి యిండస్ట్రీస్ వైపు వచ్చేట్లు యిండస్ట్రీయల్ డెవలప్‌మెంటు కొరకు తోడ్పడాలని చెబుతున్నాను, వారికి పీటీలో వచ్చే శాఖాల గురించి వచ్చి చెప్పాలి ఏ విధంగాను వారు కష్టపడకుండా వారికి లైసెన్సు సంపాదించి పెట్టాలి. కావలసిన యిన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం ఆ విధంగా చేస్తుందని వారికి నమ్మకం కలిగేట్లు చేస్తే రాష్ట్రము పారిశ్రామికంగా ముందుకు పోవడానికి అవకాశం వుంటుంది. లేనిపక్షములో, యిండస్ట్రీల వద్ద కూర్చుని సంపాదించడానికి వీలు వున్న మనుష్యులు ప్రతి ఆఫీసు చుట్టూ తిరిగి, మమ్ములను మనుష్యుల్లాగా చూడడం లేదనే దృష్టి వారికి కలిగితే మన పరిశ్రమలకురావలసిన కేపిటల్ వచ్చే అవకాశం వుండదు, వచ్చేటటువంటి కేపిటల్‌ను నిరోధించిన వారం అవుతాము. అవసరమైతే ప్రభుత్వ ఉద్యోగులు, మంత్రిగారు వారికి కావలసిన సహాయం, ఢిల్లీ తీసుకపోయి లైసెన్సుగాని యితర సహాయం గాని చేసేదానికి సిద్ధంగా వుండి చేయవలసి వస్తుంది.

12-10 p.m. పరిధానంగా మన రాష్ట్రంలో వచ్చినటువంటి పారిశ్రామికాభివృద్ధి పరిమితి చూసినప్పుడు మాతృం కేంద్రం నుంచివచ్చినటువంటి ఏ పెద్ద పరిశ్రమ మనకు పూర్తిగా రాలేదని చెప్పాలి. దశాబ్దాలు తరబడి కలలు కంటున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కాని ఫైర్ల ఫ్యాక్టరీ కాని వస్తుందని చెప్పడం జరుగుతున్నది కాని ఇది దృష్టిలోపెటుకొని చూసినప్పుడు ఐ.డి.బి.ఐ వారు ఈ ఫైర్ల ఫ్యాక్టరీకి ఒప్పుకోలేదని, కేంద్రం నామినల్‌గా 20 లక్షల రు.లు దానికి కేటాయించారని చూసినప్పుడు—ఆ రెండు పోజిక్టులు మనకు రావని ప్రజలలో నిస్పృహ కలుగుతున్నది. కాబట్టి ఆ ఫ్యాక్టరీలను అతి త్వరితగతిగా కట్టించే ప్రయత్నం చేయాలి. అవి చాలా పెద్ద మొత్తాలతో ఉన్నాయని మనం అనుకుంటే అంతా కొద్ది మొత్తాలతో రు.60 కోట్లు, 100కోట్లతో కట్టేటటువంటి సెంటర్లో పోజిక్టులు అనేకం ఉంటాయి కనుక అవి కూడా మన పాంతాలకు వచ్చేట్లు ప్రయత్నం చేయాలి. మనం పటాన్ చెరువులో ఒకేచోట అభివృద్ధి భాగా చేస్తున్నామని గౌరవసభ్యులు

చెప్పారు. మనం వాటిని రియలిస్టిక్‌గా చూసుకోవలసిన అవసరం ఉంది. మనం ఢిల్లీని దృష్టిలో పెట్టుకొని చూసినప్పుడు ఆ పరిసరాలలో ఉన్న హర్యానాలోను ఉత్తర ప్రదేశ్‌లోను ఒక్కొక్క కౌన్సిల్ కూడా డెవలప్ అయి కొన్ని వందల కోట్ల రూపాయలు అక్కడ పెట్టుబడి పెట్టేదానికి అవకాశం వచ్చింది. అదే రీతిగా హైదరాబాదును ఉపయోగించుకోడానికి చూడాలి కాని ఏదో ఒక ప్రాంతానికి వచ్చిందని-తెలంగాణాకు వచ్చింది, ఆంధ్రకు రాలేదని అనుకోవడం మంచిది కాదు. ఆంధ్ర, తెలంగాణా అని చూడడం పొరపాటు. ఆ ఆలోచన చేయకూడదు. ఆ విధంగా చూసినప్పుడు మొత్తం డెవలప్‌మెంటు అంతా తెలంగాణాలోనే ఉంటున్నదని మనకు కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తున్నది. ఆ విధంగా తెలంగాణా అని చేయడం లేదు. ఆంధ్ర రాష్ట్రంలో భాగంగా ఏ పరిశ్రమ ఎక్కడ అభివృద్ధి చెందుతుందో అక్కడ మనం పెట్టేదానికి ప్రయత్నం చేయాలి. అది ఏ ప్రాంతం అయినప్పటికి కూడా అందరం కలసి దానికోసం పూర్తిగా పనిచేసి ఈ పారిశ్రామికాభివృద్ధిని సాధించుకున్నప్పుడే మన రాష్ట్రం ముందుకు వెళ్లడానికి అవకాశం ఉంటుంది. పారిశ్రామికాభివృద్ధితో పాటు మనం ఈ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌ను, ఖాదీ ఇండస్ట్రీస్ వారు ఇచ్చివటువంటి పరిశ్రమలను ఆగ్రో బేస్డ్‌గా రూరల్ ఏరియాలలో పెట్టించినప్పుడు మాత్రం ఈ రోజున మనం గ్రామాలలో ఎదుర్కొంటున్నటువంటి నిరుద్యోగ సమస్య, వారు బస్తీకి వచ్చి అక్కడున్నటువంటి సమస్యలను జటిలం చేయకుండా ఉండేదానికి మనం సహాయం చేసినవాళం అవుతాము కనుక ఆ పారిశ్రామికాభివృద్ధి చేయడానికి ప్రభుత్వం తోడ్పడాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (ఖానాపల్లి):—అధ్యక్షా, మేము రాష్ట్రం పారిశ్రామికాభివృద్ధిలో గతంలో ఎప్పుడూ లేనంతగా ఆల్ ఇండియాలో ప్రాధాన్యతగా ప్రథమ స్థానాన్ని అలంకరిస్తున్నందుకు, అనుభవంతో దీనిని నడిపించినటువంటి మన ముఖ్యమంత్రిగారిని, మన ఇండస్ట్రీస్ మినిస్టరు శ్రీ బసిరెడ్డిగారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. గత 5, 6 సంవత్సరాల కితం కేవలం కొద్ది లక్షలు రు. ల పెట్టుబడితో ఏమైనా ఇండస్ట్రీస్ను పెడతామని ముందుకు వస్తే వారిని ప్రోత్సహించడం తప్ప మనం అంతకు మనంగా ఎంటర్‌ప్రెన్యూర్స్‌ను ఇన్వైట్ చేసి ఇన్‌సెంటివ్స్ ఇచ్చి చేయలేదు. కాని ఈ సంవత్సరం ప్రోగ్రెస్ చాలా చక్కగా ఉంది. గతంలో కొద్ది కోట్ల రు.లు ఇన్వెస్టు చేస్తే 1974-75లో అది 100 కోట్ల రు.ల వరకు వెళ్లింది అంటే వీరు మెషినరి జీల్‌తో చేస్తున్నటువంటి కార్యక్రమం సక్రమంగా జరిగిందని మనవి చేయవలసి ఉంటుంది. మన రాష్ట్ర ప్రభుత్వంచేబట్టిన మేజర్ పథకాలలో స్టీల్ ప్లాంటు ఒకటి. నాగార్జున ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీ ఒకటి. సుమారు రు.170, 180 కోట్ల రు.లతో వచ్చేటటువంటి నాగార్జున ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీ మా పొరుగు గోదావరిజిల్లాలో నెలకొల్పుతున్నారు. మా జిల్లాలో ఇంతవరకు మేజర్ ఇండస్ట్రీ పది లేదు. ఇది సుందని మేము చాలా అశిస్తున్నాము. ఆ చుట్టుపక్కల ఉండే

రైతాంగానికి ఈ ఫ్యాక్టరీ చాలా అనువుగా ఉంటుంది. ఆ జిల్లాలో అనేక మైన యాన్సిలరీ ఇండస్ట్రీస్ పెట్టేదానికి అవకాశం ఉంది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వంతో ఈక్విటీ షేర్సు 1:4.5 వారు ఎగ్రీ చేసినప్పటికి కూడా, రాష్ట్రప్రభుత్వమే సుమారు 10, 15 కోట్ల రు.లతో మేము జాయింటు వెంచరు తో పార్టిసిపేట్ చేస్తామని అన్నప్పటికి కూడా ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు బ్యాంకు ఆఫ్ ఇండియావాడు రిలీజు చేయవలసిన అమౌంటు ఇంకా రిలీజుచేయక పోవడంవల్ల శావేలేస్ కంపెనివారు వారి ఆర్డర్సు ప్లేస్ చేయవలసినటువంటి మెషినరీకి ఇంకా ఆర్డర్సు ప్లేస్ చేయలేనటువంటి పరిస్థితిలో ఉన్నారు. ఈ అడ్డంకి తొలగాలి అంటే రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంమీద వత్తిడి తీసుకొని వచ్చి ఈ ఐ.డి.బి.ఐ ద్వారా కొంత డబ్బు రిలీజు చేయిస్తే ఈ శావేలేస్ కంపెనీవారు ఆర్డర్సు ప్లేస్ చేయడానికి వీలుంటుంది. ఈ మార్చి నెలాఖరులోగా ఆర్డర్సు ప్లేస్ చేయకపోతే ప్రయిసెస్ ఇంకా ఎస్కలేట్ అయ్యే పరిస్థితి ఉంది. కాబట్టి ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి తీసుకొనిరావాలని మనవి చేస్తున్నాను. 1960 లో శ్రీ సంజీవయ్యగారి మంత్రివర్గం కాలములో ఈ ఎ.పి. ఐడి.సిని శ్రీ బసిరెడ్డిగారు ప్రారంభించారు. మొదట్లో అది నత్తనడక నడిచినా రాను రాను ఎఫిషియంటు ఆఫీసర్సు రావడంవల్ల, ఎఫిషియంటు మేనేజిమెంటు ఉండడం వల్ల అది సక్రమంగా నడిచి దినదినాభివృద్ధి అయినది. అది ఆల్ ఇండియా రికార్డ్సు స్థాపించడమే కాకుండా 1974-75 లో 12 కోట్లు రు.లు దాని ప్రోగ్రెస్ అయిందని. ఇంప్రూవ్ అయిందని చెప్పడానికి సంతోషిస్తున్నాను. అదేవిధంగా ఇన్‌వెస్టుమెంటు డిస్‌బర్సుమెంటు విషయం వచ్చేప్పటికి 188% ఎక్కువ వచ్చిందని అంటే అది చాలా సంతోషమైన విషయం. ఇంతవరకు ఎ.పి.ఐ.డి.సి అసిస్టెన్సుతో నిర్మించినటువంటి 59 ఇండస్ట్రీసు ప్రొడక్షనులోకి వచ్చాయి. వాటికి సుమారు 154 కోట్ల రు.లు ఇన్వెస్టు చేసారు. 50 వేలమందికి ఎంప్లాయిమెంటు చూపించారు. ఇప్పుడు కన్‌స్ట్రక్షనులో ఉన్న ప్రాజక్టు సుమారు 45 ఉన్నాయి. వాటికి 287 కోట్ల రు.ల పెట్టుబడి పెట్టవలసిన అవసరం ఉంది. అవి 1977వ సంవత్సరంలో ప్రొడక్షనుకు వచ్చే పరిస్థితి ఉంది. సుమారు 80 వేల మందికి ఎంప్లాయిమెంటు క్రియేట్ చేసే పరిస్థితి ఉంది. 1979వ సంవత్సరంనాటికి లార్జి స్కేలు ఇండస్ట్రీసు గాని మీడియం స్కేలు యిండస్ట్రీస్ కాని 74 ఇండస్ట్రీసు సుమారు 244 కోట్ల రు.ల ఇన్వెస్టుమెంటుతో ఒక లక్ష మంది ప్రజానీకానికి ఎంప్లాయిమెంటు కల్పించే పరిస్థితి కనిపిస్తున్నది. ఈ విధంగా అన్ డెవలప్డ్ ఏరియాలలో ఉన్నటువంటి బ్యాక్‌వర్డు ఏరియాలకు పైప్రయారిటి ఇవ్వడంజరుగుతున్నది. గతంలో 25% క్యాపిటల్ కాస్ట్ ఇన్‌వెస్టు చేస్తూ ఉంటే 1974-75లో 92% వరకు ఎన్‌హాన్సు చేసి ఈ బ్యాక్‌వర్డు ఏరియాలకు ఇస్తున్నాము అంటే చాలాసంతోషమైన విషయం. కొన్ని పొరపాట్లు జరిగితే జరగవచ్చు. కొంత మంది గౌరవసభ్యులు ఒక అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. బ్యాక్‌వర్డు ఏరియాలకు ఇన్‌సెంటివ్సు క్రియేట్ చేయడంవల్ల కొంతమంది పట్టణా

లలో ఉండి ఆ బ్యాక్‌వర్డు ఏరియాలలో ఇన్‌సెంటివ్సు కోసమే ఇండస్ట్రీస్ పెట్టడం వల్ల అక్కడున్నటువంటి లోకల్ లేబరుకు అవకాశం లేకుండా పోవడం జరుగుతున్నది.ఆ లోకల్‌గా చదువుకున్నటువంటివారికి ఉద్యోగావకాశాలు లేకుండా ఉన్నట్లయితే అవిభక్తపకుండా రెక్టిఫై చేయాలి. ఆ బ్యాక్‌వర్డు ఏరియాలలో ఇండస్ట్రీస్సు పెడితే అక్కడ చదువుకున్నవారికి ఎంప్లాయిమెంటు దొరకుతుండనే ఉద్దేశంలోనే అక్కడ ఏర్పాటు చేయడం జరుగుతున్నది. అందుచేత ఫ్యూచర్‌లో అలాగి జరుగకుండా మంత్రిగారు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. శ్రీ కాజా రామనాధంగారు జాయింటు వెంచర్సువిషయం ఒక విషయం మనవిచేసారు. చాలామంది వ్యవసాయ కుటుంబాలవారు ఇండస్ట్రీసు పెడతామని సలహాలకోసం వెళితే వారిని పదేపదే త్రిప్పడం పదేపదే పోపాట్లు జరగడం జరుగుతున్నదని తెలుస్తున్నది. ఒక ఇండస్ట్రీయలిస్టుఅయితే చాలాకష్టనిష్టూరాలు తెలుస్తాయి కాబట్టి ఒక పేపన్సుతో తిరగగలుగుతాడు. కాని కొత్తగా అనుభవం లేకుండా ఇండస్ట్రీసు పెడతామని సలహాలకోసం వచ్చేవారిని పదేపదే త్రిప్పడంవల్ల ఆ పేపన్సుపోయి త్వరగా విసుగెత్తి వెనుకకు వెళ్లిపోవడం జరుగుతుంది. అ విధంగా జరగకుండా కొంచెం ఎక్స్‌పీరియన్స్‌డ్ నుంచి ఆర్డరైజింగు లేఖలెంటు 12-20 p.m. ఉన్నటువంటి ఆఫీసర్స్‌ని పెట్టి ఎవరైనా కొత్త ఎంటర్‌ప్రిన్యూర్ ముందుకు వచ్చినప్పుడు అతనికి గైడెన్సు ఇవ్వడానికి వీలుండేట్లు ఏర్పాటు చేయాలి. ముఖ్యంగా అగ్రికల్చరల్ ఫేమిలీస్‌లో ఉన్నడబ్బు ఇండస్ట్రీస్‌కి ఎట్రాక్టు చేయాలి అంటే గ్రామాల్లో ఒక రకమైన పోర్షిపగాండా కూడా చాల అవసరం. మొన్న ఈ మధ్యన మన శాసన సభ్యుడైన రాజుగారు వెస్టుగోదావరిలో స్థాపించిన పేపరు ఫేక్టరీకి ఆఫీసర్లు అంతా వెళ్లినప్పుడు అనేకమంది రైతుకుటుంబంలోనుంచి వచ్చిన వ్యక్తులు మాకు కూడా ఏమి ఫ్యాక్టరీ పెడితే బాగుంటుందో సలహా యివ్వండని వారిని అడగడం జరిగింది. మాకు దొరికే రా మెటీరియల్ బట్టి మేము ఏఇండస్ట్రీ పెట్టడానికి అవకాశం ఉంటుందో తెలియచేయమని కోరడం జరిగింది. రాను రాను ఒక్క మనిషికి అగ్రికల్చరల్ లాండు ఎంత ఉంటుంది అనేది ఇన్‌డిఫినెట్‌గా ఉంది. కాబట్టి ఫ్యూచర్‌లో కమతాలు కూడా ఉండకపోవచ్చును అనే అనుమానంతో చాల మంది అగ్రికల్చరిస్టు ఫామిలీస్ ఏదో విధంగా ఇండస్ట్రీస్‌కి స్విచ్ ఆన్ అవ్వాలనే దృక్పథంతో ఉన్నారు. కాబట్టి ఆ మనిషిని కూడామనం ఎక్సైయిట్ చేయడానికి ప్రయత్నం చేయాలి. అదేవిధంగా మన ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ లాస్టు ఇయర్‌లో సుమారుగా 80 లక్షల రూపాయలు అదనంగా సంపాదిస్తే అందులో 40 లక్షల రూపాయలు దాకా ప్రాఫిట్‌కింద వచ్చినదే ఉంది. అది చాల చక్కగా పనిచేస్తున్నది. పరిశ్రమలలో వెంటనే పొడక్షన్ ఉంటుంది. కాబట్టి సంవత్సరాల తరబడి పూర్తిచేయలేని ప్రాజెక్టులమీదనే ఎక్కువ ఖర్చు చేయడం కాకుండా పరిశ్రమలకు కేపిటల్ నీడ్ మనీ ఎక్కువగా ఇస్తే బాగుంటుంది. ఇందాక పంకా సత్యనారాయణగారు చెప్పినట్లు ఇండస్ట్రీస్ డెవలప్‌మెంటు కార్పొరేషన్‌కి ఇచ్చింది కేవలం 2.5 కోట్లు అయినట్లయితే అది వరిపోమ్

కనీసం 6 నుంచి 8 కోట్లరూపాయలు ఇవ్వక పోయినట్లయితే మనం 1979 నాటికి సాధించాలనుకున్న టార్గెట్ సాధించడానికి అవకాశం ఉండదు. ఇండస్ట్రీస్ డెవలప్ కావడానికి ఎలక్ట్రిసిటీ చాల అవరోధంగా కనబడుతోంది. చిన్న ఇండస్ట్రీ యలిస్టు ఎవరైనా ముందుకు వచ్చి చిన్న ఇండస్ట్రీ పెడతానంటే ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు డిపోజిట్స్ కింద వాటి కింద వాళ్లకు ఉండే రన్నింగు కేపిటల్ అంతా తీసుకుంటున్నారు. దానివల్ల వారికి పెట్టుబడి ఉత్సాహము లేకుండా పోతుంది. ఇప్పుడున్న ఎలక్ట్రిసిటీ రేటు పరికారము ఏ పరిశ్రమకూడా ప్రైవ్ కావడానికి అవకాశం లేకుండా పోతోంది. అందుచేత ఎలక్ట్రిసిటీ విషయంలో కంపల్సరీ డిపోజిట్ పద్ధతి తీసి వేయాలి. ఇండస్ట్రియలైజేషన్ అనే ఒక లక్ష్యంతో ముందరికి వెళ్లి పోవడమే కాకుండా ఎక్లాజికల్ కండిషన్స్ అఫ్ సెట్ కాకుండా చూడవలసిన బాధ్యత కూడా మంత్రిగారిమీద ఉన్నది. ఒక ఇండస్ట్రీ పక్కన ఇంకో ఇండస్ట్రీ చొప్పున ఆలా పెట్టుకుంటూ పోతే అక్కడ ఎయిర్ అంతా పొల్యూట్ అయి గాడ్యువల్‌గా అక్కడ ఉండే పరిజల ఆరోగ్యం చెడిపోయే అవకాశం కనబడుతోంది. గతంలో నేషన్స్‌కి కలిగిన ఎక్స్‌పీరియన్స్‌ని బట్టిగూడా మనం తెలుసుకోవలసిన అవసరం ఉంది. జపానులో ఇల్లాగే సెకండు వరల్డ్ వార్ అయినతరువాత, రేపిడ్ ఇండస్ట్రియలైజేషన్ అయినప్పుడుకొన్ని కొన్ని విలేజస్‌లో ఉండే ఇండస్ట్రీస్ వల్ల ఆ ఏరియాలో ఉండే జనరేషన్‌కి, ఆస్త్మాబ్రోంకైల్ ఆస్వా లాంటి ట్రబుల్స్ రావడం 13, 14 సంవత్సరాల ఏజి గ్రూప్‌లో వాళ్లు ఎపెక్టు కావడం జరిగింది. అందువల్ల అక్కడ ఉన్న పరిజలంతా ఇండస్ట్రీస్‌ని తీసివేసి దూర ప్రాంతాలకి తరలించమని రెక్వెస్టు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. అటువంటి పరిస్థితులు మనకు రాకుండా ఒకే చోట అన్నిటిని పూల్ చేయకుండా, పూల్ చేసినప్పటికి కూడా సరి అయిన పరికాషన్స్ తీసుకొని వాటి నుండి వచ్చే ఎఫ్లుయంటు గాసెస్‌గాని, ఎఫ్లుయంటు వాటర్స్‌గాని అన్నిటిని డివాటరైజు చేయడానికి, అవి పరిజల ఆరోగ్యాన్ని పాడు చేయకుండాచూచేదానికి వాటికి పరిత్యేక ఫిల్టరింగు పోరిసెస్ ఏదైనా ఏర్పాటు చేయాలని తప్పసరిగా ఇవ్వసిస్టు చేయాలి.

హండులూమ్స్ విషయంలో కేశవులుగారు మంత్రిగా వచ్చినప్పటినుంచి చక్కగా చేస్తున్నారని అందరికీ ఏకాభిపాయం ఉన్నది. హేండులూమ్ గార్మెంటు ఎక్స్‌పోర్టు చక్కగానే పోరిగెస్ అవుతున్నది. మంత్రిగారు ఈ మధ్య పల్లిసిటికోసమో ఏమోగాని కాబోయ్ షర్టువేసుకు వస్తేమనం అంతా చూడటం కూడా జరిగింది. ఇది కేవలం ట్విన్ సిటీస్‌లోనే కాకుండా జిల్లాలలో కూడా గార్మెంటు సొసైటీలు పెట్టి అవర్స్ కమ్యూనిటీనుంచి వచ్చిన ఆడ వారందరికి ట్రైనింగు ఇచ్చినట్లయితే ఆ వేద కుటుంబాలు బట్టలు కుట్టుకొని వారి వారి ఆదాయాన్ని పెంచుకునేదానికి అవకాశం ఉంది. సెరికల్చర్‌లో కూడా పరిత్యేకమైన శ్రద్ధతీసుకొని గత సంవత్సరం 8000 ఎకరాలే కేవలం ఉంటే ఈ సంవత్సరంలో ఇంకో 2000 ఎకరాలు అదనంగా తీసుకువచ్చి ఇంకా

రాబోయే 5 సంవత్సరాలలో మల్బరీ ప్లాన్‌టేషన్ 17000 ఎకరాలలో చేయాలని ప్లాను చేయడం చాల ముదావహం దానిలో సుమారు 50 వేల మందికి ఎంప్లాయిమెంటు పొటన్‌షియాలిటీ క్రియేటు చేయడానికి అవకాశం ఉంది. ఎట్టి పరిస్థితిలోనూ మార్కెటు ఫ్రైసెస్ పడిపోకుండా స్టెబిలైజ్ కావడానికి వారికి ఒక ఎస్యూరెన్సు క్రియేటు చేయడానికి గాని లేకపోతే వారు పార్టిసిపేట్ చేసిన సిల్కు యారన్ అంతా రాష్ట్రప్రభుత్వమే కొనుగోలు చేసే మార్కెటింగు చేసే ఫెసిలిటీస్ క్రియేటు చేయకపోతే రాబోయే ఎంటర్‌ప్రెన్యూర్స్ దెబ్బతినే అవకాశం ఉంది. కాబట్టి అది జాగ్రత్తగా చూడాలని మంత్రిగారినికోరుతూ తమరు ఇచ్చిన ఈ అవకాశానికి ధన్యవాదాలు తెలుపుతూ శలవుతీసుకుంటున్నాను.

(శ్రీ) సి.వి.కె. రావు (కాకినాడ) :—మిస్టర్ డిప్యూటి స్పీకర్ సర్, పరిశ్రమల పద్దుపై మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు నా కృతజ్ఞత తెలుపుతూ ఉన్నాను. నిజానికి మాట్లాడతానా లేనా అని అనుకున్నాను. ఎందుచేతనంటే ఈ పరిశ్రమల శాఖకు ఒక శాపనాకారము ఉన్నది అని అనుకుంటూ ఉన్నాను. దాంట్లో చాలా బలముగా ఉంటే తప్ప ఈ పరిశ్రమల శాఖ నిర్వహణ కొంచెం కష్టమేమో అని కూడా అనుకుంటూ ఉన్నాను. తీరా ది చదివేప్పటికి నా గుండె అంతబలంగా లేదే అనిపించింది. డాక్టరుని అడిగితే పరీక్ష చేయించుకోమన్నారు. తమరు కూడా దయతో వెళ్లడానికి అవకాశం కలగ చేశారు. కొంచెం మాట్లాడ వచ్చును అన్నారు. అందుచేత ఈ అవకాశం కలిగింది. రాష్ట్ర అభివృద్ధికి, ఆర్థికాభివృద్ధికి పరిశ్రమలు చాలా ప్రధానమైనటువంటివి. అందులో సిద్ధాంత రీత్యా ఎటువంటి అనుమానం లేదు. కాని మన సిద్ధాంతం అంతాకూడా రాజకీయ పరిశ్రమ మీద ఎక్కువగా కేంద్రీకరించుతున్నాము. అందుచేత ఆర్థిక పరిశ్రమ కొంత కుంటుపడి పోతోందేమో అని నేను చెప్పాలి. ఈ మధ్య ఈబడ్జెటు చర్చలు చేసేప్పుడు ఒక యువకుని వెంటవేసుకుని మన మంత్రులు ఊరేగారు. ఆ యువకుడు చెప్పేదంతా రాజకీయాలే. 4 సూత్రాల పోగ్రాము. అక్కడక్కడచెట్లు నాటడం, పిల్లలను పుట్టించకపోవడం. నిజానికి మన ఆర్థిక వ్యవస్థ బాగుపడాలనేటటువంటి తత్వం యువకులకి లేదు. యువక రాజకీయవాదులకీ లేదు. వృద్ధ రాజకీయవాదులకీ లేదు. ఎందుకంటే అది గిట్టుబాటుగాని వ్యవహారం. మనం ఆర్థికంగా అభివృద్ధి పొందాలి అంటే ఈ దేశం పారిశ్రామికంగా అభివృద్ధి పొందాలి. ఇన్నిటి మీద ఇన్నికోట్లు కేటాయించాము కదా, ఇదివరకంటే ఇప్పుడు కొంచెం ఎక్కువ స్థాయిలోనే ఉన్నామని మంత్రిగారు చెప్పవచ్చు. కాని ఆ డబ్బు అంతా సద్వినియోగం అవుతుందా. పరిశ్రమలను పెట్టి అభివృద్ధి చేసేప్పుడు ఈ పరిశ్రమల మూలంగా ఈ నాడు ఉత్పత్తి ఇంత పెరిగింది. ఇన్ని వేల మందికి ఉద్యోగం వచ్చింది పరిశ్రమల అభివృద్ధి విషయంలో మనం ఉత్సాహంగా ఉన్నాము అని చెప్పడానికి అవకాశం ఉంటుందా? అని ప్రశ్నవేసినట్లయితే అటువంటి అవకాశం కించ్చు కాగడాతో వెదకినా కన్పించడంలేదు. గుర్రిడి వాడు పనుకు యెక్కు

స్వరూపాన్ని స్వభావాన్ని తెలుసుకోడానికి ప్రయత్నం చేస్తున్నట్లు ఈనాడు మనం ఈ రాజ్యాంగ విధానంలో ప్రజలకు కొన్ని ఆర్థిక కార్యక్రమాలు చేయడానికి గుర్తిడ్డివాడు ప్రయత్నించినట్లు ప్రయత్నిస్తూ ఉన్నట్లు ఉన్నది. ప్లాన్, నాన్ ప్లాన్ అనేటప్పుడు ఈ నాడు ప్లాన్‌కు గమ్యస్థానం యున్నదా? నాన్ ప్లాన్‌కు ప్రత్యేకత యున్నదా? నాన్ ప్లాన్ రెగ్యులర్ డిపార్టుమెంట్ సాగడానికి. ప్లాన్‌కు సంబంధించినంతవరకు దానికి లింక్ వ్యవహారం చేసినట్లయితే సక్రమంగా లేదు. ఎక్కడ ఈ లోపం యున్నదనేటట్లయితే మనం మనుష్యులను విడిచి వ్యవహారం చేస్తున్నాము. మనుష్యులలో ఉన్న స్వాభావిక మైన శక్తి సామర్థ్యాలను ఉపయోగించుకోవడం లేదు. జిల్లా స్థాయిలో గాని, రాష్ట్ర స్థాయిలో గాని యితర వృత్తుల యొక్క వ్యవహారాలు గాని దానిని సంపూర్ణంగా ఉపయోగించుకోవడం లేదు. మనుష్యులకు సంబంధించిన పరిపాలన వ్యవస్థలో అనుభవజ్ఞులు. పరిపాలన వ్యవస్థలో సమర్థులు. వీరిని సక్రమంలో ఉపయోగిస్తున్నామా ఉంచే లేదు. ఆధిపత్యంలో ఉన్న పార్టీలో కూడ ఫలానా, వ్యక్తులు, ఫలానా యిచ్చిన పని సక్రమంగా చేస్తారు. వారి నైపుణ్యాన్ని, వారి ఆలోచనను దేశం ఉపయోగించుకుంటున్నదనేది లేనే లేదు. ఏ సూత్రాన్ని చూసినప్పటికి వ్యాపారం బిజినెస్ యాజ్ యూజువల్ అనే ధోరణిలో యున్నది. బిజినెస్ యాజ్ యూజివల్ అనేటట్టయితే ఈనాడు దేశంలో ఒక వర్గం పెత్తనం చేస్తున్నారు. ఒక కులం పెత్తనం చేయడానికి పూనుకుంటున్నది. ఒక గ్రూపు పెత్తనం చేస్తున్నది. వారి వ్యవహారం సాగడానికి యిది తీసుకోవడానికి వీలు లేదు. విదేశీ వర్తకం అభివృద్ధి విషయంలో రు. 7,74,000 పెట్టారు. ఈ దేశంలో ఉన్న సరుకులు సరిగా ఉపయోగపడుతున్నాయి కాబట్టి విదేశీ వర్తకం విదేశీ వ్యాపారం తక్కువ అనుకుంటున్నాము. విదేశీ వ్యాపారానికి ప్రపంచంలో పెద్ద దేశం భారతదేశానికి తగినటువంటి ప్రోత్సాహం ఉండాలి. ప్రోత్సాహం కలుగజేయడం లేదు. ఇంగ్లండుతో సమానమైన దేశం. ఇంగ్లండు కంటె పెచ్చు స్థాయి ఆంధ్రప్రదేశ్. నీటి వనరులు. వ్యవసాయం ఇతర నైపుణ్యా. పారిశ్రామిక ప్రగతికి నీటివనరులు ఉపయోగిస్తున్నామా అంటే లేదు. దీనిమీద తన విధానాన్ని వినియోగించేటప్పుడు ప్రభుత్వం శ్రద్ధ తీసుకోలేదు. పరిశ్రమల విషయంలో ప్రణాళిక కాకుండా ఉన్నటువంటి వాటి విషయంలో రెండు కోట్లు మాత్రమే మనం వినియోగిస్తున్నాము. పరిశ్రమలకు రెండు కోట్ల పైన సరిపోతుందా? రెండు కోట్ల పైన సరిపోదు. ప్రణాళికలో రాని వాటికి రు. 3 కోట్లు అంటున్నాము. ఎందుచేత రు. 3,86,00,000 లు అంటున్నాము. ప్రణాళిక, ప్రణాళికేతరకు ఈ వ్యత్యాసం ఎందుకు? ఆ విషయం చెప్పవలసి ఉంటుంది. శాస్త్రీయమైన దృక్పథంతో రాష్ట్రాన్ని అంచనా వేసుకొని శాస్త్రీయమైన ప్లానింగ్ విధానాలు సాగడం లేదని చెప్పవలసి ఉంటుంది. మినరల్స్ డిపార్టుమెంట్ విషయంలో అది ఎవరికి కాని డిపార్టుమెంట్ క్రింద తయారై పోయింది. అది ఒక పిల్ల జమీందారు డిపార్టుమెంట్ క్రింద తయారై పోయింది.

12-30 p.m.

మినరల్స్ అభివృద్ధికి తగినటువంటి ప్రోత్సాహం లేనిదే రాష్ట్రంలో ఉన్నటువంటి సహజమైన వనరులను ఉపయోగించుకొనే శక్తి లేకుండా పోతుంది పురుషోత్తమ రెడ్డిగారు యువకులు, ఆయన యువకత్వం ఎంత యున్నదంటే సినిమా స్టార్ల మీద, క్రికెటు మీద, సంజయ్ గాంధి మీద ఉన్నంత ఈ వైపుకు రాలేదు. విషయాలు మంచివే. ఒక బాధ్యత రావడం కష్టం. వచ్చిన తరువాత సంపూర్ణంగా సద్వినియోగం చేయవలసి ఉంటుంది. మానేజింగ్ డైరక్టర్ మాల కొండయ్య గారు తెలుసు. ఆయన ప్రచారి స్థాయిలో మనిషి. ఈ మూల పడవేసినట్లయితే ఈ మినరల్స్ ఎంతవరకు ఉపయోగించగలుగుతున్నారో అను మానంగా యున్నది. మన రాష్ట్రానికి ఉపయోగమైన, ప్రత్యేకమైన పరిశ్రమ దీనిని అభివృద్ధి చేయడానికి సర్వవిధాలా కృషి చేస్తారని ఆశిస్తున్నాను. మీరు టైమ్ యివ్వలేదు. నాకు కూడ ఓపిక లేదు. యింతటితో శెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ) సి హెచ్. కాళయ్య (పాల్వంచ):—అధ్యక్షా, గౌరవనీయ మంత్రులు పరిశ్రమల శాఖ పెట్టిన డిమాండ్స్‌ను బలపరుస్తున్నాను. గత రెండు మూడు సంవత్సరాలుగా ఆంధ్రదేశంలో మంచి పారిశ్రామిక వాతావరణాన్ని మనం చూస్తున్నాము. అంతకంటె ముందుకూడ రెండు సంవత్సరాల కాలం తప్ప మొదటి నుంచి మన రాష్ట్రంలో పారిశ్రామిక శాంతి ఉంటూ వచ్చినది. కార్మిక రంగంలో పని చేస్తున్న నాయకులు ఎంతో నిర్మాణాత్మకమైన వైఖరి అవలంభించడం వల్ల మంచి పారిశ్రామిక శాంతి, వాతావరణం ఉంటూ వచ్చినది. ఇంత కాలం వ్యాపారం చేసే వర్గాల నుంచి వచ్చిన వారే ఈ పరిశ్రమలు స్థాపించడానికి ముందుకు రావడం జరిగింది. 1972 తరువాత మన రాష్ట్రప్రభుత్వం, శాసన సభ ప్రగతి శీలకమైన భూ సంస్కరణల చట్టం తీసుకురావడం జరిగింది. భూ సంస్కరణల చట్టం ఫలితంగా గ్రామాలలో భూస్వామిక యువకులు, గ్రామీణ సంతతి వ్యవసాయ చారులు కూడ పరిశ్రమల వైపు ఆలోచించడం మొదలు పెట్టారని స్పష్టంగా కనబడుతున్నది. ఈ రెండు సంవత్సరాలుగా గ్రామీణ పాంతాల నుంచి వచ్చిన యువకులు అనేక పరిశ్రమలు గ్రామీణ ప్రాంతంలో ప్రత్యేకమైన పరిశ్రమలు స్థాపించడానికి ముందుకు వచ్చినా, వచ్చిన వారికి తగిన సహాయాన్ని సహకారాన్ని అందజేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదంగా సాగించడానికి చిత్త శుద్ధితో కృషి చేస్తున్నటువంటి యిండస్ట్రీస్ మంత్రి బసిరెడ్డిగారికి వారి శాఖకు సంబంధించిన అధికారులను ఈ సందర్భంలో అభినందించడం ఉచితంగా ఉంటుంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఒకటి ఏర్పాటు చేశారు. గణనీయమైన కృషి చేసినది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ వారు లాండ్సు తీసుకుంటున్నారు. అధికమైన లాభాలకు లాండ్స్ ఎలాట్ చేస్తున్నారనే విమర్శయున్నది. దానిని తగ్గించవలసిన అవసరం యున్నది. ఇది లాభసాటి వ్యాపారానికి పెట్టిన సంస్థ కాదు. పరిశ్రమలు పెట్టే వారిని పోత్సహించడానికి యిన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేసే సంస్థ.

ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ వచ్చిన తరువాత కఒ ఎంటర్ ప్రెన్యూర్ ముందుకు వచ్చినట్లయితే అతనికి కావలసిన ప్రాథమిక అవసరాల్ని సమకూర్చవలసిన బాధ్యత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ తీసుకోవాలి. ఆ పరిశ్రమలకు కావలసిన నీరు గాని, భూమి గాని ప్రధానమైన ఎలక్ట్రిసిటి గాని ఆ స్థలం వరకు తీసుకు రావలసిన బాధ్యత దానిపైన యున్నది. కాని పరిశ్రమలు పెడుతున్న వారితో మాట్లాడిన సందర్భంలో అర్థం అయినది ఏమంటే ఎలక్ట్రిసిటిసౌకర్యం విషయంలో చాల యిబ్బందులు పడుతున్నారు. స్టేట్ లెవెల్‌లోనే కోఆర్డినేషన్ ఏర్పాటు చేయాలి. ఎలక్ట్రిసిటి తీసుకోవడంలో ఆపరేషన్ వింగ్ నుంచి అడ్మినిస్ట్రేషన్ యిబ్బందులు, యితర యిబ్బందులు తగ్గించడానికి రాష్ట్ర స్థాయిలో సమన్వయం అవసరం. రాష్ట్రంలో శ్రీకాకుళం నుంచి ఖమ్మం నుంచి ఏ మూలనుంచి వచ్చినా వారు ఈ అడ్మినిస్ట్రేటివ్ సెల్‌ను కలుసుకున్నట్లయితే కావలసినఏర్పాట్లుచేస్తారనే విశ్వాసాన్ని, ఆ రకంగా కార్యక్రమం జరగడానికి కావలసిన కోఆర్డినేషన్ వారు చేస్తారనే అభిప్రాయం కలుగజేయవలసిన అవసరం యున్నది. రెండు మూడు సంవత్సరాలుగా ఈ రంగంలో ప్రభుత్వం కొంత ముందుకు

12-40 p.m. నడిచింది. ఇంకా బాగా ఆకర్షించాలంటే ఒక సెల్‌ను రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేసి ప్రాథమిక అవసరాలు వారే ఏర్పాటు చేసినట్లయితే కార్యాలయాలకు వెళ్ళి చిన్న చిన్న ఉద్యోగులను సంతృప్తి పరచవలసిన బాధ ఉండదనే నమ్మకం వారికి కలుగుతుంది. మైలారంలో గనుల పరిశ్రమ లేకపోవడంచేసినందుకు మైనింగ్ కార్పొరేషన్ వారిని అభినందిస్తున్నాను. ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్న ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలలో సింగరేణి కాలరీస్ ప్రధానమైనది. అక్కడ ఇప్పుడు 48 వేల మంది కార్మికులు పని చేస్తున్నారు. ఇతర కార్పొరేషన్లలో ఉండే ఎడ్మినిస్ట్రేటివ్ సెటప్‌కు సింగరేణి కాలనీస్‌లో ఉండే ఎడ్మినిస్ట్రేటివ్ సెటప్‌కు తేడా ఉంది. మిగతా చోట్ల ఛేర్మన్, మేనేజింగ్ డైరెక్టరు వేర్వేరుగా ఉండడమే కాక వైస్ ఛైర్మన్‌గా ఉన్న ఎడ్మినిస్ట్రేషన్ మీద మిగతా ఇంప్లిమెంటేషన్ మీద సూపర్‌విజన్ కలిగిఉంటారు. ఎందువల్లనో సింగరేణి కాలరీస్‌లో ఒకరే ఛేర్మన్‌గాను మేనేజింగ్ డైరక్టరుగాను ఉంటున్నారు. అందువల్ల అక్కడ పరిస్థితులు సరిగా లేవు. ఛేర్మన్, మేనేజింగ్ డైరక్టరు వేర్వేరుగా ఉండే పద్ధతి ప్రవేశపెట్టే విషయంపై ఆలోచించాలని కోరుతున్నాను. ఇతర కార్పొరేషన్లలో ఫైనాన్షియల్ కంట్రోలరు ఒకరు ఏ.జి. ఆఫీసు నుంచి వచ్చిన వారుంటారు. జరిగే ఖర్చును కంట్రోలు చేసే బాధ్యత ఆయనకు ఉంటుంది. సింగరేణి కాలరీస్‌లో కూడా పూర్వం నుంచి ఫైనాన్షియల్ కంట్రోలరు ఉంటూ వచ్చారు. విద్యా సాగరు, సర్ గోంకరు, అనిల్ డే గార్లు ఉన్నప్పుడు ఎ.జి.ఆఫీసు నుంచి వచ్చిన ఫైనాన్షియల్ కంట్రోలరు ఒకరుండే వారు. బి. ఎస్. రామనుగారు మేనేజింగ్ డైరెక్టరుగా వచ్చిన తరువాత ఆ పోస్టును రద్దుచేయడం జరిగింది. ఫైనాన్షియల్ కంట్రోల్ చేసే వారు ఎవరూ లేకుండా పోయారు. అందువల్లనే 48 వేల మంది కార్మికులు పనిచేసే సింగరేణి ఏరియాలో మాత్రమే కాకుండా దాదాపు

20 లక్షల మంది జనం నివసించే అక్కడ మూడు నాలుగు జిల్లాలలో ఒక అభిప్రాయం ఏర్పడింది. సింగరేణి కాలరీస్ అంటే రామను గారి స్వంత కంపెనీ కాని ప్రభుత్వ కంపెనీ కాదనే అభిప్రాయం ఏర్పడిపోయింది. అటువంటి అభిప్రాయం ప్రజలలో రాకూడదని మంత్రి గారికి ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. అయనకు దగ్గరగా ఉండేవారికి ఉద్యోగాలు వస్తాయి. క్రొత్త ఉద్యోగాలు ఏర్పడతాయి. ఒక రిటైరైన ఆఫీసరుకు రు. 1200 లు నెలకు జీతం మీద గెస్ట్ హవుస్ ఆఫీసరుగా వేసారు. అదే పని చూసినందుకు ఇదివరకు ఒక అధికారికి రు. 100 లు ఎలవన్స్ ఇచ్చేవారు. రామను గారిని అభిమానించిన ఎమ్. కె. మూర్తి అనే క్లర్క్‌కు రు. 350—550 లు స్కేలులో ఉన్న వానిని తీసుకు వెళ్ళి రు. 750—1550 ల స్కేలు మీద సింగరేణి ప్రెస్సు ఆఫీసరుగా వేసారు. అక్కడ ఉండే ఉద్యోగులలోను కార్మికులలో ఇటువంటివి ఒకరకమైన హార్ట్ బర్నింగ్ కలిగిస్తాయి. ఈ విషయాలు ప్రభుత్వ దృష్టికి తెచ్చాను. సింగరేణి కాలరీలలో జరిగే అక్రమాలు, అవినీతి, మాల్‌ప్రాక్టీసెస్, డిస్క్రిమినేషను నాతోబాటు 21 మంది శాసన సభ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి తెలియచేయడం జరిగింది. ఐనప్పటికిని సంతృప్తికరమైన విచారణ జరుగలేదు. ఈ కంపెనీ మేనేజింగ్ డైరెక్టరుగా ఉన్న రామను ఇది నా స్వంత కంపెనీ, నా సామ్రాజ్యం, నన్ను ప్రశ్నించే వారు లేరు అనే ఇంప్రెషన్ కలిగిస్తున్నారు. ఇటీవల కె.సి. పంతు గారు క్రొత్తగూడెం వచ్చారు. ఉద్యోగుల క్వార్టర్సులో ట్యూబ్ లైట్లను వేసారు. ఆయన చూడటానికి, ఆయన వెళ్ళిన 24 గంటలలోగా అట్యూబులైట్లు తీసివేసారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 22 కోట్లుఇచ్చింది. 65 కోట్లు ఇవ్వవలసి ఉన్నారు. కార్మికుల శ్రేయస్సుకోసం విద్యుచ్ఛక్తి వారి క్వార్టర్సులో లేకపోతే అందుకు ఖర్చుచేయాలిగాని 20 మైళ్ళ దూరంలో వున్న కిన్నెరసాని ధామ్ ఏరియాలో 12 లక్షలు ఖర్చుచేసి టూరిస్టు కాంప్లెక్స్ కట్టడానికి కాదు. అట్లాకట్టడం మేనేజిమెంటు బాధ్యత అవుతుందా? నెరికల్చరుకు 15 లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఇది కంపెనీ కార్యక్రమమా అని అడుగుతున్నాను. ఎమెర్జెన్సీ వచ్చిన తరువాత జైన్ గారినుంచి 88 కార్లు కొనుకున్నారు. అవి చేరకుండానే 25 లక్షల రూపాయలు ఎడ్వాన్సుగా ఇవ్వడం జరిగింది. ఇది సరైన పరిపాలనా విధానమా అని అడుగుతున్నాను. ఇటువంటివి చెప్పాలంటే చాలా ఉన్నాయి. మంత్రి గారు అక్కడ ఏ విధంగా పరిపాలన జరుగుతున్నదో పరిశీలన చేయించవలసి. ఈ రకమైన అక్రమమైన పరిపాలన అక్కడ ఒక అధికారి చేయడంవల్ల ఎమెర్జెన్సీ పెడ్డది అనే భావం కూడా పార్టీలలో ఏర్పడుతున్నది. ఎమెర్జెన్సీ అధికారులకోసం వచ్చిందనే భావం ఏర్పడుతున్నది. దయచేసి వీటిని పరిశీలన చేయండి. ఎన్నో కార్మిక జ్యోతిలేక వీధినాటకం వేస్తున్నారు. పెద్ద నాయకులు ఎంతోమంది ఇల్లిగిత్తగా చేస్తున్నప్పటికి వారిని ఏమీ అనకుండా లేదు. వేదింపులు కట్టుకున్న వాటిని పడగొడుతున్నారు. అక్కడి అధికారులలో మొన్నటి 18వ తారీకున ఒక విధమైన ఆర్డరు ఇచ్చిన తరువాత గోతికి ఆ మెకర్టన ఇట్లున్నట్టుగా

గొట్టారు. ఇతర ఎమ్.ఎల్.సిలు ఎమ్.ఎల్.ఏలు కార్మిక నాయకులు ఇల్లీగల్‌గా కట్టినవి కూలగొట్టడం లేదు. ఆ భవనాలను స్టాప్ చేయడం లేదు. నేను స్వయంగా మేనేజిమెంటుకు వ్రాస్తాను. ఇటువంటి భావం రాకూడదని వ్రాస్తాను. పరిశీలన చేయండి అని మంత్రిగారికి మరల చెబుతున్నాను. తప్పులు ఏవైనా ఉంటే సరిదిద్దుకోవాడానికి ప్రయత్నం చేయండి. ఇన్ని ఎలిగేషన్స్ ఉన్న అధికారిని కాపాడే ప్రయత్నం మంచిది కాదని చెబుతున్నాను. నేను చెప్పిన వాటిపై రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ వి. అప్పల సూర్యనారాయణరాజు (జామి).—అధ్యక్షా, పరిశ్రమలు, చేనేత, పట్టు పరిశ్రమలు, గనులు ఖనిజాలు శాఖల పద్దుల కింద పెట్టిన డిమాండ్లు నేను బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పదలచినాను. పరిశ్రమల అభివృద్ధికై కేంద్ర ప్రభుత్వము ఇచ్చిన సబ్సిడీలు. ఇతర ఇన్‌సెంటివ్స్ మాత్రమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ సభా సమక్షంగా కొన్ని ఇన్సెంటివ్స్ ఇవ్వడానికి పూనుకున్నందుకు పరిశ్రమల శాఖా మంత్రిగారిని అభినందించక తప్పదు. పరిశ్రమల తాలూకు ప్రతిపాదనలు చూసినప్పుడు మేజరు పరిశ్రమలకు ప్లాన్ కింద 10 1/2 కోట్లు, నాన్-ప్లాన్ కింద 8 కోట్లు కేటాయించారు. చిన్న తరహా పరిశ్రమలకు ప్లానులో ఒక కోటి, నాన్-ప్లాన్‌లో 180 లక్షలు చూపించారు. అర్బన్ ఏరియాలకు సంబంధించిన నిరుద్యోగం మాత్రమే ప్రభుత్వం దృష్టికి ఎక్కువ వస్తున్నది. కాని హెచ్చు నిరుద్యోగం. రూరల్ ఏరియాలలో ఉంటున్నది. దీనిని పరిష్కరించకపోతే వారందరూ అర్బన్ ఏరియాలకు వచ్చి కాన్‌సంట్రేట్ అవుతారు. అప్పుడు నిరుద్యోగ సమస్య మాత్రమే కాక ఇండ్ల స్థలాలు, నీటి సమస్య ఇతర అర్బన్ ఏరియాలలో ఉత్పన్నమయే సమస్యలు కూడా మనం పరిష్కరించవలసి వస్తుంది. పరిశ్రమలు ఎక్కువగా కాన్‌సెంట్రేట్ ఐన ఏరియాలలో నుంచి కాన్‌సెంట్రేషను తగ్గించవలసిన ప్రయత్నం చేయకతప్పదు. మేజరు పరిశ్రమల వల్ల జీవన ప్రమాణం పెరుగదు. చిన్న తరహా పరిశ్రమలు ఎక్కువగా ఉన్నప్పుడు జీవన ప్రమాణం పెరుగుతుంది. ఉదాహరణలుగా యు.పి, పంజాబులను తీసుకోవచ్చు. యు.పి.లో ఎన్నో పెద్ద పరిశ్రమలున్నాయి. కాని అక్కడ జీవన ప్రమాణం చాలా తక్కువగా ఉంది. పంజాబులో చిన్న తరహా పరిశ్రమలే ఎక్కువగా ఉన్నాయి. అక్కడ జీవన ప్రమాణం కూడా చాలా హెచ్చుగా ఉంది. ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం ద్వారా ఎంతమంది పరిశ్రమలలోనికి వస్తున్నారనేది చూడాలి. ప్రోత్సాహం ఇస్తున్నప్పటికి వారు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఎన్నో సార్లు హైదరాబాదు చుట్టు తిరుగవలసిన పరిస్థితి ఉంది. దరఖాస్తు పంపినప్పుడు సులువు అనుకున్నారు కాని ఇప్పుడు పవర్ సమస్య, ఇతర సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. రాష్ట్రస్థాయిలో అధికారులు, అనధికారులు ఇస్తున్న ప్రోత్సాహం జిల్లాస్థాయిల్లో ఎంటర్‌ప్రెన్యూర్స్‌కు రావడం లేదని మనవిచేయక తప్పదు. చేనేత పట్టు పరిశ్రమకు

సంబంధించి ముఖ్యంగా రూరల్ ఏరియాస్‌లో మెషినరీతో సంబంధంలేకుండా చాలా ఉన్నాయి. అర ఎకరము ఎకరమూ ఉన్న రైతుకి కూడా సంవత్సరంలో ఒకటి రెండు మాసాలు పని ఉండి మిగతా కాలంలో పని లేని ఆఫ్ ఎంప్లాయి అయినటువంటి పరిస్థితి ఒక్క మనిషికి కూడా ఎంప్లాయిమెంటు కలగచేసేది. కాస్త జీవన స్థాయి పెంచే ఈ పరిశ్రమను ప్రత్యేకంగా ఇంతకు పూర్వం హెచ్చు ఉష్ణోగ్రత ఉన్న ప్రాంతాలలో రాదు అనుకున్నది. గత రెండు సంవత్సరాల అనుభవంలో మరొక విధంగా బుజువు అయి ఎంత ఉష్ణోగ్రత ఉన్న ప్రాంతంలో అయినా ఈ పరిశ్రమ అభివృద్ధి జరగడానికి అవకాశం ఉన్నదని రుజువు అయినది. ఈ సందర్భంగా చేనేత పట్టుపరిశ్రమ శాఖామాత్యులు శ్రీ కేశవులు గారిని ప్రతి జిల్లాకి కనీసం ఒక వెయ్యి ఎకరాలైనా మల్బరీ ప్లాన్‌టేషన్ వేసి ఈ సంవత్సరంలో పట్టు పరిశ్రమకి సరి అయిన ప్రోత్సాహం ఇవ్వాలి అనిచెప్పి దానికి తగిన కార్యక్రమం వారు చేపట్టాలని కోరుతున్నాను. నా నియోజక వర్గంలో కొన్ని వేల మంది చేనేత పారిశ్రామికులు ఉన్నారు. వారిని గత 14, 15 సంవత్సరాలుగా చూస్తున్నాను. వారి ఆర్థిక పరిస్థితులు ఆనాడు ఎలా ఉన్నాయో నేడూ అలాగే ఉన్నాయి. కొన్ని కోట్ల రూపాయలు సబ్సిడీ ఇవ్వడం మాత్రం జరుగుతున్నది. ఈ సబ్సిడీ అనే స్ఫూను ఫీడింగు తప్ప పరిశ్రమలో ఉండే మౌళిక యైన సమస్య ఏమిటి అని ఆలోచించాలి అని నావ్యక్తిగతాభిప్రాయం. గత రెండు సంవత్సరాలనుంచి జౌళి మిల్లులకు మాలు సరఫరా చేస్తున్నవాళ్లు లక్షల లాభాలు సంపాదిస్తున్నారు. లక్షలు సంపాదిస్తున్న జౌళిమిల్లుల లాభాలను మనం కొంచెం తగ్గించేలాగాచేసి చేనేత కార్మికుడు కనీసం రెండు పూటలా తిండి తినడానికి ఏర్పాటు చేయడానికి అయినా మనంఎందుకు ప్రయత్నం చేయకూడదు?

12-50 p.m.

కొన్ని వేల కోట్ల రూపాయలు విలువైన భూగర్భ ఖనిజాలు మనకు ఉన్నాయి. కాని ప్రయివేటు ఎంటర్‌ప్రియిజ్‌కి ఇవ్వకూడదు అనే మన విధానం దృష్టిలో పెట్టుకొని చూసినట్లయితే ఈ శాఖకు కేటాయించిన డబ్బు చాలా తక్కువగా ఉంది. కనీసం రాబోయే ఆర్థిక సంవత్సరంలోగా అయినా ఎక్స్‌ప్లోరేషన్‌కి ఉండే పాస్‌బిలిటీస్ నిబట్టి చూసుకొని హెచ్చు కేటాయింపులు చేయవలసినదిగా కోరుతూ కలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. కోటయ్య (చీరాల) :—అధ్యక్షా, చేనేత మంత్రిగారు, పరిశ్రమ మంత్రిగారు పురుషోత్తమ రెడ్డిగారు, రంగారెడ్డిగారు ప్రత్యేకంగా పెట్టిన పద్దులను బలపరుస్తూ మాట్లాడుతున్నాను. అందులో ప్రత్యేకంగా చేనేత పరిశ్రమ మీద మాట్లాడుతున్నాను. చేనేత పరిశ్రమ భారత దేశంలో వ్యవసాయం తరువాత రెండవది. చాల ప్రధానమైనది. లక్షలాది కొట్లకొలది ప్రజలు ఈ పరిశ్రమ మీద ఆధారపడి ఉన్నారు. ఈ సభలో అనేక సార్లు చేనేత పరిశ్రమ మీద అనేక సమస్యలు మేము మాట్లాడడం జరిగింది. ప్రభుత్వం చూస్తున్నాము చూస్తున్నాము అంటూనే పోతూ ఉన్నారు. కాని కేశవులుగారు హేండులూమ్స్ మినిష్టరు అయిన తరువాత చేనేత పారిశ్రామిక రంగంలోనే ఒక నూతన పోకడలు

వారు పరిచేశ పెట్టారు. అంధకారములో ఉన్నటువంటి చేనేత పారిశ్రామికులకు సూర్యోదయం అయినట్లు వారు పరిచేశ పెట్టిన కొన్ని ఆర్డనైజేషనులవల్ల నిరుపేద అయిన చేనేత పారిశ్రామికులకి జీవనభృక్తి లభించగలదని నేను ఊహిస్తూ ఉన్నాను. సెక్సటయిల్ డెవలప్‌మెంటు కార్పొరేషను, ఫెడరేషన్ ఆఫ్ గార్మెంట్స్ మాన్యుఫెక్చరింగు. సిల్కు-రేరింగు సెంటరు మొదలైనవి ఏర్పాటు చేసినారు. వాటిలో గార్మెంట్స్ మాన్యుఫేక్చరింగు సెంటరులో చేనేత మీద తయారైన బట్టతోచే దుస్తులు కుట్టి విదేశాలకు సప్లయి చేస్తూ ఉన్నారు. ఆ డ్రెస్ మాన్యుఫాక్చరింగు కంపెనీకి ఇప్పటికి 15 లక్షల రూపాయల విలువగలిగినటు వంటి ఆర్డర్స్ ఉన్నాయి. సెయిలర్స్ బ్రీతుకుతున్నారు. ఇప్పటికి 15 లక్షల రూపాయల దుస్తులు ఎగుమతి చేశారు. ఈనెలాఖరులో ఇంకొక పదిలక్షల రూపాయల దుస్తులు ఎగుమితి చేస్తారు. ఇది దానియొక్క అభివృద్ధి. సెక్సటయిల్ కార్పొరేషన్‌కి దాదాపు 46 లక్షల రూపాయలు బట్టకొన్నామని మంత్రిగారు చెప్పారు. ఇది అంతా చేనేతదే. యీవిధంగా మీరు చేసే వ్యాపారం చేనేత పారిశ్రామికుని పోషిస్తూ ఉంది. మన ప్రాంతంలో అసలు సిల్కు పెరగదు అనుకున్నాము. కాని కేశవులు గారు కృషిచేసి కొన్ని ఫారమ్స్ పెట్టారు. ఎగ్స్ ఇచ్చి సిల్కు రేరింగు చేయిస్తున్నారు. అది చాల చక్కగా డెవలప్ అవుతూ ఉంది. అనతి కాలంలోనం ఇక్కడ తయారయిన సిల్కు వస్త్రాలను విదేశాలకు ఖచ్చితంగా పంపించగలమని ఫారిన్ ఎక్స్‌ఛేంజి సంపాదించగలమని నేను ఆశిస్తూ ఉన్నాను. 4,5 రోజులక్రితం మంత్రిగారు మమ్మల్ని అందరినీ ఈసెంటర్స్‌కి తీసుకువెళ్లి చూపించారు. చూసిన తరువాత ఖచ్చితముగా ఈ ఇండస్ట్రీ డెవలప్ అవుతుంది. కష్టపడే ఈ పేద చేనేత పారిశ్రామికులకు జీవనభృతి కలుగుతుందని అభిప్రాయం వచ్చింది దాని మీద ఒక దేయము ప్రవాశాను దయ ఉంచి మీరు అనుమతిస్తే చదువుతాను.

చేనేత మంత్రి
చేయుచున్నది ఏమి?
వట్టిమాటలు జెప్పి
వూరుకున్నారా?
చేపట్టి గట్టిపని
చేయుచున్నారా?
చూడ కుతూహలమున
శాసన సభ్యులం,
శ్రీమతులు, శ్రీయుతులు
బయలు దేరాము.
చేనేత బట్టతో
చేయు దుస్తులు జూచి
అందరము ఎంతయో
అనందమందితిమి
ఎన్ని పొరలనైన
కొన్ని నిమిషాలలో
కత్తిరించే మిషను
కనుపించె నచ్చోట
దుస్తులను కుట్టి
కట్టలుగ కట్టి
అట్టపెట్టెలలోన
గట్టిగా పేర్చి
ప్యాకింగు జేసి
పైన అడ్రసు వ్రాసి
పార్సిల్ ఫర్టుకు బంప
పేర్చివుంచిరి అచట.
విదేశాలలో
వింతగొల్పునట్లు
ఎందరెందరో
సుందరీమణులు
చేనేత బట్టచే
చేయు దుస్తులను
ధరియించుటను విని
సంతసించాము
ఎక్స్‌పోర్ట్ కార్పొరేషన్
వివరములు తెలుసుకొన
వెళ్లినామచ్చటకు
కొన్ని సంగతులచట
విన్నవించగవిని
సంతసించి మేము
తరలి పోయాము.
సిల్కు వుత్పత్తి
సెంటరుకు వెళ్లితిమి
సిల్కు కక్కూర్లపై
సిల్కు చక్కగదీసి
కర్మిమ పద్ధతిని సిల్కు
కట్టలు కట్టిరి
సిల్కుతో నేసిన
చక్కని వస్త్రాలు
మేమందరము జూసి
మురిసిపోయాము.
పట్టుపురుగుల పెంచు
పొలమునకు వెళ్లి
పురుగులను పెంచేటి
పద్ధతిని తెలుసుకొన
గోల్కొండకు మేము
గొప్పగా వెళ్లితిమి
రాఘవమ్మగారు

స్వాగతము పలికె. విరజిమ్మినట్లు
మళ్ళరీ చెట్లను చేనేత మంత్రి
పెంచు పద్ధతులు చేయుచున్నారు
మళ్ళరీ పురుగులను గట్టిగా పనులను
పెంచు విధానము గర్వింపగా మేము.
తెలుసుకొని మేము చేనేత ప్రజలు
సంతసించాము. జీవితము వికసింప
ఏది ఎట్లున్నా చేనేత బట్టతో
ఒకటి యదార్థము. చేసిన దుస్తులకు
నిర్మాణ కృషి నేడు దేశ, దేశాలలో
జరుగుతూ వుంది గొప్పగిరాకీని
నిశ్శబ్దముగ పూలు గొని వచ్చినారు
వికసించినట్లు చేనేత పద్ధను
ఉదయ కాంతులపైకి సమర్థిస్తున్నాను.

1-00 p.m. (శ్రీ యమ్. నాగిరెడ్డి (గురజాల) :- అధ్యక్షా, ఈ రోజున ప్రతిపక్షపార్టీ పద్దులకు కేటాయించిన మొత్తాలనూ చూసినపుడు మన రాష్ట్రము వ్యావసాయిక రాష్ట్రము గానే వుంది తప్ప పారిశ్రామికవంతము కావడానికి కావలసిన పరిస్థితులు ఏమీ కల్పించడం లేదనేది తెలుస్తున్నది. పారిశ్రామికాభివృద్ధి చేయడం లేదను కొన్నపుడు ఈ పద్దుల క్రింద కేటాయించిన మొత్తము చాల తక్కువని చెప్పడములో సందేహము లేదు. వెనుకటికంటె ఈ మధ్యకాలములో పారిశ్రామిక అభివృద్ధి రేటు పెరిగినదా లేదా అంటే ఒక మేరకు పెరిగిందని చెప్పకతప్పదు. కొంత వరకు పెరిగిన మాట వాస్తవము. మొత్తము మీదపరిశ్రమలపైన కాపిటల్ ఇన్వెస్టిమెంటును చూసినపుడు ఇతర రాష్ట్రాలు మైసూరు, మహారాష్ట్ర, బెంగాలు ఉత్తరప్రదేశ్ లతో పోల్చినప్పుడు మనము చాల వెనుకబడి వున్నామనేది వాస్తవము. ఈ గ్యాప్ ని పూడ్చుకోవడానికి, వ్యావసాయిక దేశముగా వున్న మన రాష్ట్రాన్ని పారిశ్రామికముగా రూపొందించడానికి ప్రభుత్వము తీసుకొంటున్న చర్యలు, కేంద్రప్రభుత్వము మనకు యిస్తున్న సహాయాన్ని పరిశీలించినపుడు చాల తక్కువ అని చెప్పకతప్పదు. ఎంతో ఆందోళన చేసిన తరువాత విశాఖ పట్టణంలో స్టీలు ప్లాంటు పెడతమన్నారు. కాని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుందన్నట్లు కొన్ని లక్షలు కేటాయించి భూమి సేకరిస్తున్నామనో రోడ్స్ వేస్తున్నామనో ప్రజలను మభ్యపెట్టడానికి చెప్పడం తప్ప ఫ్యాక్టరీ నిర్మాణానికి తీసుకున్న చర్యలు ఏమి అనేది చెప్పవలసివుంది. ఎప్పుడు అడిగినా ఏమీ ఫరవాలేదు. తప్పక వస్తుంది, వారి హెడ్ ఆఫీసు అక్కడ పెట్టారు,

ఇక్కడ పెట్టారు అనేది చెప్పడం తప్ప మరొకటి లేదు. ఆంధ్రిపర్రిజేర్ లోని నాలుగున్నర కోట్ల జనాభాలోను ఏ ఒక్కరికి ఇది వస్తుందనే నమ్మకం లేదని చెప్పకతప్పదు. నిజముగా వస్తుందనే ఆశ ఈషణ్మాత్రిములేదు. బెజవాడ గుంటూరు మధ్య మంగళగిరి వద్ద వస్తుందనుకొన్న పైర్లర్ ఫ్యాక్టరీ గూర్చి ఎప్పుడు అడిగినా జాయింట్ వెంచర్ లో వస్తుంది, ఎపిఐడిసి-ఆర్ టిసి జాయింట్ వెంచర్ తో వస్తుందంటారు. కాని అది వస్తుందనే ఆశ కన్పించదు. ధర్మల్ స్టేర్రిషన్ ఎక్కడ వుండాలనేది వచ్చినపుడు, పవరు విషయంలో మన రాష్ట్రిము 11 వ రాష్ట్రిముగా వుంటున్నపుడు, పవరు అవసరమనేది గుర్తించినపుడు, సూపర్ ధర్మల్ స్టేషన్ పెట్టడానికి పిట్ హెడ్ పనికి వస్తుంది, బొగ్గు ఉత్పత్తి అయ్యే చోట దీనిని పెట్టడానికి అవకాశము వున్నదనుకొన్నపుడు ఫలితము సున్నగానే కన్పిస్తున్నది. వచ్చే ఆశ లేదు. ఒకవైపున మదాసులో పొర్రిసిడ్ అవుతున్నారు. 200 కోట్లను ఖర్చు పెట్టారు. లిగ్నైట్ సప్లయి ఎంత కాలము వుంటుందో తెలియదు. బొగ్గు కావలసివచ్చినపుడు రామగుండం నుంచో, సింగరేణి నుంచి తోలాలి అంటే కన్వేయెన్స్ చార్జెస్ అవుతాయి అయినా దానికే తయారవు తున్నారు తప్ప మన రాష్ట్రిములో సూపర్ ధర్మల్ స్టేషను పెట్టే ఆశ ఏమాత్రిం కన్పించడం లేదు. స్టీలుప్లాంటు కాని, సూపర్ ధర్మల్ స్టేషనుగాని పైర్లర్ ఫ్యాక్టరీ గాని ఏ ఒక్కటీ వస్తుందనే నమ్మకములేదు. కేంద్రిప్రభుత్వము మీద వత్తిడి తేచ్చే శక్తి మనకు లేకుండా పోతుంది. మన నాయకత్వానికి లేకుండా పోతోంది అనేది స్పష్టముగా కన్పిస్తున్నది. వాటిపైన పరిశ్రిమల మంత్రిగారుల ఖచ్చితమైన సమాధానం చెప్పాలని కోరుతున్నాము. రీజినల్ ఇంబాలెన్సెస్ వున్నాయని తెలంగాణా ఉద్యమం, ఆంధ్రి ఉద్యమము వచ్చినవి. అదృష్టవశాత్తు ప్రిజాతంత్రి శక్తులు ఐక్యముగా నిలబడిన ఫలితముగా ఆ ప్రిమాదము తప్పినది. పరిశ్రిమలు హైదరాబాదు చుట్టూ, విశాఖపట్టణం చుట్టు వస్తున్నవి తప్ప ముడినరుకు దొరికే ప్రాంతములో ఆయా పరిశ్రిమలను పెట్టడానికి ఎమైనా ప్లాను వున్నదా అని అడుగుతున్నాను. డిసెంట్రిలైజ్ అయి పరిశ్రిమలు పెరుగుతున్నాయా అంటే లేదని చెప్పవలసి వుంది. బెజవాడ—గుంటూరు మధ్య వాటర్ పవర్ పెనిలిటిస్ వున్నవి. గ్రామీణ ప్రాంతాలనుంచి కావలసిన పెట్టుబడి రావడానికి అవకాశాలు వున్నవి. రవాణా సౌకర్యములు వున్నవి. ఏమి ఫ్యాక్టరీలు పెరుగు తున్నవి ? అట్లాగే రాయలసీమలో మినరల్ బెల్టు వుంది. దానిని ఉపయోగించుకోవడానికి ఏమి పరిశ్రిమలు వస్తున్నవి ? ఒకచోటనే ఈ పరిశ్రిమలు పెరిగడంవల్ల నీటి కొరతకూడ వస్తున్నది. పొల్యూషన్ వస్తుందంటున్నారు. ఇళ్ల ఇబ్బంది వస్తున్నది. మినరల్ బెల్టు వున్న ప్రిదేశాలలో పరిశ్రిమలను పెట్టే ప్రియత్నము ఏమీ కన్పించడం లేదు. పారిశ్రామికాభివృద్ధికి ప్రిభుత్వము ముందువున్న ప్లాను ఏమిటి ? మనది వ్యావసాయిక దేశమయినపుడు అగ్రికల్చరల్ బేస్డ్ ఇండస్ట్రిస్ పెరగడానికి ఏమి ప్లాను వుంది ? పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీలో వుండి మేము పంజాబు, హర్యానా, వెల్లి ఖజాపూర్, ఫరీదాబాదు

చూశాము. ఫరీదాబాదులో 1400 పరిశ్రమలు వున్నవి. ఇంటికిర్రింద పరిశ్రమ ఇంటిపైన కాపురం వుంటారు. అమృతసర్‌లోనూ అంతే. నట్ బోల్టు గాని, బోల్టు కాని, ఏ వ్యవసాయ పరికరము కావాలన్నా తయారుచేయడానికి వీలుగా ప్రతి కుటుంబము ఒక పరిశ్రమదారుగా వుంది. గ్రామీణప్రాంతాలలో అట్లా రావడానికి మన ప్రభుత్వము తీసుకొంటున్న చర్యలు ఏమిటి ? ఇవన్నీ రూరల్ సెక్టారులో పెట్టడానికి తగిన ప్లాన్ వున్నదా ? ఏ జిల్లాలో ఏపరిశ్రమ జాయింట్ వెంచర్‌లో పెట్టడానికి వీలు వుంటుందనే దానిపైన ఎ.పి.ఐ.డి.ని చైర్మన్ వెంకట రత్నంగారు 800 కోట్ల రూపాయలకు సరిపోయిన స్కీములను తయారుచేశారు. దానికి కావలసిన పెట్టుబడి వున్నదా ? వారు తయారు చేసిన 20 సం. ల స్కీము పూర్తి అవుతుందనే నమ్మకము వుందా ? ఈనాడున్న పరిస్థితులలో వ్యవసాయం దెబ్బ తింటున్నది. గిట్టుబాటు ధర లేని పరిస్థితులు వున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో వున్న డబ్బును ఇండస్ట్రియల్ సెక్టారులోకి తీసుకురావడానికి అగ్రికల్చర్ బేస్డ్ ఇండస్ట్రీస్ పల్లెలలో పెట్టడానికి తగిన ప్లాను వేసుకోకపోతే అటు వ్యవసాయం దెబ్బతిని, ఇటు పరిశ్రమలు రాక రాష్ట్రము అన్నివిధాల దెబ్బతినే అవకాశము ఏర్పడుతుంది. దానిని దృష్టిలో పెట్టుకొన్నపుడు ఏమి ప్లాన్స్ వేస్తున్నారో మంత్రిగారు చెప్పాలి. వీటికి కావలసినది పవరు. బిజినెస్ లైక్‌గా పెట్టినదానికి నష్టము లేకుండా లాభము వస్తుండే పద్ధతిలో చేయాలితప్ప వేరు విధంగా కాదని పవరు మినిష్టరుగారు అంటారు. పవరు రేట్స్ ఎక్కువగా వుండుటవలన మన రాష్ట్రంలో పరిశ్రమలను పెట్టాలని వచ్చే పారిశ్రామికులకు ప్రోత్సాహము కల్గడములేదు. లైమ్‌స్టోన్ మన దగ్గర వుంది. ఇక్కడ పవరు రేటు ఎక్కువగా వుందని యమ్. జి. బ్రదర్స్ బెంగుళూరులో ఫ్యాక్టరీ పెడితే ఖనిజము అక్కడకు ఎగుమతి చేయబడుతున్నది. ఎంప్లాయిమెంట్ పొటెన్షియల్ మైసూరుకు వస్తున్నది. మనకు ఎంతో నష్టము వస్తున్నది. మన రాష్ట్రప్రభుత్వం సబ్సిడి యిచ్చి పవర్ ని ప్లయిచేసినందువల్ల నష్టము ఏమీ వుండదని నా ఉద్దేశ్యము. ఎంప్లాయిమెంట్ పొటెన్షియల్, సేల్స్‌టాక్స్, ఇన్‌కమ్‌టాక్స్ ద్వారా మనకు వచ్చే లాభమును దృష్టిలో పెట్టుకొన్నపుడు పవరువల్ల వచ్చే నష్టము కాంపెన్సేట్ అవుతుంది. శ్రీశైలం ప్రాజక్టుకు ప్రపంచ బ్యాంక్ సహాయం వస్తుందంటున్నారు. లోయర్ సీలేరు, అప్పరు సీలేరు, మాచ్‌ఖండ్ పెరుగుతున్నాయి. ఇవన్నీ వచ్చి, సూపర్ థర్మల్ స్టేషను వచ్చినపుడు ఆరోజున పరిశ్రమలు రావాలంటే ఎక్కడ వస్తాయి ? అందువల్ల పవరు విషయములో యివ్వవలసిన కన్సెషన్స్ యివ్వాలి. పరిశ్రమలను పెట్టడానికి తగిన ప్రోత్సాహమును కలుగచేయాలని మనవిచేస్తున్నాను.

1.10. p. m. అట్లాగే ఇవాళ అనేక కారణాల వల్ల కేంద్రప్రభుత్వం కాని, రాష్ట్రప్రభుత్వాలు కాని పెట్టుబడిదారి పంథాలో నడుస్తున్నవి. అందువల్ల పెట్టుబడిదారి పంథాలో నడిచే దేశాలలో వస్తున్న సంక్షోభం మన దేశంలో కూడా వస్తున్నది. పెట్టుబడిదారి పంథాను మనం అనుసరించినంత కాలం మనం ఈ సంక్షోభం నుండి

బయటపడలేమని మనవిచేస్తున్నాను. ఈరోజు పెట్టుబడిదారు ఏదైనా పరిశ్రమ పెట్టటానికి నా సరుకు అమ్ముడు పోతుందో లేదోనని భయపడుతున్నాడు. అటు వంటివారికి ప్రభుత్వం ప్రోత్సాహం కల్పించాలి, గ్యారంటీ ఇవ్వాలి. మీ సరుకును విడుదల చేసి అమ్మించే భాద్యత మేము తీసుకుంటాము, మీకు పవర్ రేటు తగ్గిస్తాము, వడ్డీ లేకుండా రుణసౌకర్యం కలుగచేస్తాము, సేల్స్‌టాక్స్ రద్దుచేస్తాము మీ వ్యాపారానికి కావలసిన అన్ని సౌకర్యాలు కలుగచేస్తాము అనే హామీని ప్రభుత్వం వారికి ఇవ్వాలి. మంత్రిగారు తమ స్టేటుమెంటులో సిక్స్‌పాయింట్ ఫార్ములా కిందట బ్యాక్‌వర్డు ఏరియాలో 10 పర్సంట్ సబ్సిడి ఇవ్వటానికి సేల్స్ టాక్స్‌లో కన్సెషన్ ఇవ్వటానికి అంగీకరించారు. సంతోషం, ఎక్కడ మినరల్ వెల్త్ వున్నదో అక్కడ పరిశ్రమ పెట్టటానికి అనేక కన్సెషన్స్ ఇచ్చి ప్రోత్సాహం ఇస్తేతప్ప పరిశ్రమలు ముందుకు రావు. వానిని దృష్టిలో పెట్టుకోవాలని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రంలో జ్యుయలాజికల్ సర్వే అయిందో ఏ రకమైన మినరల్ వెల్తువున్నదో సర్వే అయినదా? మనకు మైనింగ్ కార్పొరేషన్ వుంది కాని అది నామమాత్రంగా వుంది. దానికి తగినంత స్టాఫ్ లేదు. కేంద్రప్రభుత్వం నుండి వచ్చిన సర్వేపార్టీ అక్కడక్కడా సర్వే చేసినా ఆ రిపోర్ట్స్ పూర్తిగా రావు. అందువల్ల మినరల్ వెల్త్‌కు సంబంధించి పూర్తిగా సర్వే జరిగి ఒక ప్లాన్ సిద్ధం చేసుకోవాలి. అందుకు మైనింగ్ కార్పొరేషన్‌కు ఎక్కువ కేటాయింపు జరగాలి. విశాఖపట్టణంలో బాక్సైడ్ ఎక్కువగా దొరుకుతుందని తెలుస్తున్నది. ఎల్యూమినియంకు ఎక్కువ గిరాకి వుంది. అక్కడ ప్లాంటు పెట్టటానికి జరుగుతున్న కృషి ఏమిటి? ప్రయత్నం చేస్తున్నాము అని ముఖ్య మంత్రిగారు చెబుతూ వుంటారు. ప్రయత్నం చేస్తున్నాం, చేస్తున్నాం అని చెప్పడం తప్పితే కేంద్రంపై వత్తిడి తెచ్చి సాధించలేకపోతున్నామని మనవిచేస్తున్నాను. పరిశ్రమలు పెట్టే వారికి మేము ఎన్నో సౌకర్యాలు కలుగచేస్తున్నామని ముఖ్యమంత్రిగారు అనేకసార్లు చెప్పారు. మేము పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీతో నెల్లూరు వెళ్లాము. అక్కడ తయారుచేసిన సరుకు అమ్ముడుపోవడం లేదు, గవర్నమెంటు శ్రద్ధ తీసుకోవడంలేదు అని చెప్పారు. ఆ విషయం రామనాధం గారికి కూడా తెలుసు. ఏదైనాఒక పరిశ్రమ పెట్టటానికి లైసెన్స్ తెచ్చుకోవాలంటే 28 డిపార్టుమెంట్ల చుట్టూ తిరుగ్గాల్సివస్తోంది. 28 డిపార్టు మెంటుల చుట్టూ తిరిగేటప్పటికి మా నరాలు తెగిపోతున్నాయని చెప్పారు. మేము పంజాబు వెళ్లినప్పుడు అక్కడ పరిస్థితి చూశాము. అక్కడ ఎవరైనా నేను ఫ్యాక్టరీ పెడతానుఅని అప్లికేషన్ పెడితే అఫీసర్స్ విల్ కమ్ టు హిజ్ హూస్ అండ్ షేక్ అల్ ది ఇన్ఫర్మేషన్. అదే మన రాష్ట్రంలో ఏదైనా ఒక ఇండస్ట్రీ పెట్టాలంటే ఎలక్ట్రిసిటి డిపార్టుమెంటు, సేల్స్‌టాక్స్ డిపార్టుమెంటు, కలెక్టర్ను, లేబర్ కమీషనర్ను, ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు ఇలా ఎన్నో చోట్లకు తిరిగి ముడుపులుచెల్లించుకోవాలి. ఇంత జరిగినా పని జరగదు. ఈ ఖర్చులకే తన పెట్టుబడి పరిపోతున్నది. పరిశ్రమ పెట్టుకున్నప్పుడు వాటిని చూసి సహాయం చేయటానికి సెల్ ఒకటి

ఏర్పాటు చేశాము, పద్ధతి సింప్లిఫై చేశామని మంత్రిగారు చెప్పారు. సేల్ పెట్టారు కాని ఇంకా బాధలు తప్పడం లేదు. ఫ్యాక్టరి పెట్టటానికి ఏ ఏ డిపార్టు మెంటులతో సంబంధం వున్నదో అన్నిటిని కోఆర్డినేట్ చేసి సింప్లిఫైడ్ పెట్టాలి. దురదృష్ట వశాత్తు ఈనాడు ఆంధ్రదేశంలో ఈజీ ఎర్నింగ్ ఎలాగా అని ప్రజలు ఆలోచిస్తున్నారు. స్పెక్యులేషన్ మీద పెట్టి తెచ్చుకుందామా, వడ్డీలకు ఇద్దామా, పట్టణాలలో స్థలాలు కొని అమ్ముదామా అని ఆలోచిస్తున్నారు. అలాంటి మన స్థత్వం ప్రజలలో వస్తున్నది. వారి మనస్థత్వం పరిశ్రమల వైపు మళ్లించాలంటే ప్రభుత్వం వారికి ఎక్కువ ప్రోత్సాహం ఇవ్వాలి. ఒక గ్రామంలో ఎవరైన ఒక రయిస్ మిల్లు పెట్టాలనుకుంటే రెవెన్యూ బోర్డు వాటి పర్మిషన్‌కు ఎందుకు ఇతర డిపార్టుమెంటులకు వెళ్లాలి ? మునసబు, కరణాలు చూసి, రెవెన్యూఇన్స్‌పెక్టర్ చూసి, అక్కడ్నుంచి తహసిల్దారుకు, డెప్యూటి కలెక్టరుకు, కలెక్టరుకు, రెవెన్యూబోర్డుకు ఇన్ని చోట్లకు ఎందుకు కాగితం తిరగాలని అడుగుతున్నాను.

(శ్రీ జె. వెంగళరావు:— సివిల్ సప్లయిస్ సబ్జెక్ట్ అది. రైస్ మిల్స్ ఇండస్ట్రీస్ క్రింద రావు.

(శ్రీ యం. నాగిరెడ్డి:—గ్రామాలలో ఇండస్ట్రీ అంటే ఒక రయిస్ మిల్ పెట్టినా 50 మంది బ్రతుకుతారు. ఒక మిల్లు పెట్టటానికి ఇన్ని చోట్లకు తిరగాఅంటే ఎలా తిరుగగలడు ? ఒక ప్రైవేటు దారుకు 3 వేలు ఇస్తే వాడే లైసెన్స్ తెచ్చి ఇస్తాడు. గ్రామీణ ప్రాంతాలలో పరిశ్రమలు అభివృద్ధి కావాలంటే ప్రొసీజర్ సింప్లిఫై చేయాలి. సింగరేణి కాలరీస్ విషయం వుంది. 5 వ ప్రణాళికలో కోటి టన్నులు కావాలంటున్నారు. నడికూడి, బీబీనగర్ రైల్వేలైనుకు 38 లక్షల రూపాయలు ఇచ్చారు, ఏమి పని అవుతుంది ? ఎన్నడూ రైలు ముఖం చూడని నల్గొండ జిల్లా వున్నది. ఆ బీబీనగర్, నడికుడి రైలు మార్గానికి 38 లక్షలు ఇచ్చారంటే అది వెంగళరావుగారి హయములో, ఇందిరాగాంధిగారి హయాములో పూర్తి అవుతుందనే నమ్మకం కలగటం లేదు.

(శ్రీ జె. వెంగళరావు:— మీరు ఎమ్.ఎల్.ఎ.గా వున్నప్పుడే మిమ్మల్ని రైలులో నల్గొండలో దింపిస్తాము.

(శ్రీ యం. నాగిరెడ్డి:— అది పూర్తికావటానికి కనీసం 4 కోట్లు అయినా కేటాయించవలసిన అవసరం వున్నది. పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటి తరపున ఎమ్మిగనూరు వెళ్లాము. అక్కడ చెప్పులకు సొసైటి పెట్టుకున్నారు. వదిమంది కలసి పెట్టుకున్న వాటికి మీరు సేల్స్‌టాక్స్ వేస్తున్నారు. మద్రాసులో అటు వంటివాటిమీద సేల్స్‌టాక్స్ వేయడం లేదు. మాకు వారు బి.వో.లు చూపించారు. అటువంటి ఇండస్ట్రీలు దెబ్బతినకుండా చూడాలి. మైనింగ్ గురించి ఆరవ సంవత్సరం చెప్పాము. పురుషోత్తమరెడ్డిగారు హామీ ఇచ్చారు. తాండూరులో ఆది కారణానికి చెందిన పెద్దలు ప్రభుత్వం మీద వత్తిడి తెచ్చి ఎకరానికి ఒక రూపాయి చొప్పున 500 ఎకరాలను 20 సంవత్సరాలకు లీజ్‌కు తీసుకుని ఒక సిండికేట్టు గా

ఏర్పాటు అయి క్వారియింగ్‌కు కూలి 5 రూపాయలు ఇస్తున్నారు. సిండికేటులో బిల్లు తెచ్చుకుంటే 80 రూపాయలకు తక్కువ కాకుండా అమ్ముతున్నారు. దీనిని కొమ్మిదవ షెడ్యూల్ . చేర్చారు, నంతోషించాము, కోర్టుకు పోయే అధికారం లేకుండా చేశారు తలకు 20 ఎకరాలకు మించి ఇవ్వము, మంది ప్రతకటానికి వీలుగా, కన్జ్యూమర్‌కు చౌకగా అందేట్లు చేస్తామని అన్నారు. పలనాడులో పిడుగు రాళ్ల లో లైమ్‌స్టోన్ వుంది. రెంటచింతలలో పాలిష్ రాళ్లు వున్నాయి. ఒక్కొక్కరికి వేల, వందల ఎకరాలు లీజ్‌కు ఇచ్చారు. గత సంవత్సరం చెప్పాము. ఎన్ని లీజులు రద్దు చేశారని అడుగుతున్నాను. 25 ఎకరాలకు ఎందుకు లిమిట్ చేయరు అని అడుగుతున్నాను. టాక్సేషన్ వేరు వేరు ప్రాంతాలలో వేరు వేరు రేట్లు వున్నాయి. ఒక చోట ఒక రాయికి 75 పైసలు వుంటే అదే రాయికి మరోచోట 2 రూపాయలు వుంది. ఇంత తేడా ఎందుకు వుండాలి? కడపలో, గుంటూరులో పలనాడులో డిఫరెంటు వెరైటీస్ వున్నాయి వాటిని ఎందుకు సమానం చేయరు? ఎందుకు లైసెన్స్ లిమిట్ చేయరు? 6,7 నెలల్లో పని చేయని వాడి లీజ్‌ను ఎందుకు రద్దు చేయరు? లీజ్‌కు తీసుకొని లక్షల రూపాయలకు అమ్ముకునే కార్యక్రమం జరుగుతుంటే ఏమి చర్యలు తీసుకుంటున్నారని అడుగుతున్నాను. ఇక అగ్నిగుండాల విషయము చూపుకుంటే అక్కడ రాగి బాగా దొరుకుతుందని మనకు 1-20 p. m.
తెలుసు. అక్కడ బోరులు పనిచేయకుండా చేసి ఉన్నవాటిని వాడకుండా ఆక్కడ రాగి దొరకడములేదని అంటున్నారు. అక్కడ 800 టన్నుల వరకు నీసము ఉంది. తేతిరి పాళెంకు దగ్గర 500, 600 టన్నుల 500 కోట్ల విలువ చేసేది ఉంటే అక్కడ నయాపైసా రావడము లేదు. దీని విషయము ప్రభుత్వము ఏమి ఆలోచిస్తున్నది? ఇక హెండ్‌లూమ్స్ విషయము తీసుకుంటే దీనికి ఏమీ కేటాయించడము జరగలేదు. ఫారిన్ హార్డ్ కరెన్సీ వచ్చేది విపరీతమైన డిమాండు ఉన్నది యీ హేండులూమ్ క్లాత్ షర్టులు, గౌనులు కుట్టించుకు యితర దేశములనుండి బాగా డిమాండ్ ఉన్నది. మన ముఖ్యమంత్రిగారు మంత్రి కేశవులుగారు యీ విషయములో తగు శ్రద్ధ తీసుకోవలసినదిగా కోరుతున్నాను. తరువాత మన మంత్రి కేశవులుగారు వచ్చిన తరువాత వారు క్రొత్త కేంద్రములను ఇన్‌స్పెక్టు చేసినపుడు చీరాల జిల్లాలోని కార్మికుల కష్ట ఫలాలు చూసారు. అక్కడ మేలు రకమైన బట్టలను మ్యాచు మైంటైన్ అయితర ప్రాంతాలకు పంపడము జరుగుతున్నది. సోవియట్ యూనియన్ కూడా కొన చేసిన వస్త్రములను దిగుమతి చేసుకుంటున్నది. కాబట్టి యీ వీవర్స్ కో ఆపరేటివ్ సొసైటీస్‌ను స్టేట్ గవర్నమెంటు తీసుకొని యీ వీవర్స్‌ను పైకి తీసుకు వస్తే రెండు మూడు వేల మంది ఎంప్లాయీస్‌కు మేలు చేకూర్చిన వారు అవుతారు. కాబట్టి యీ విషయములో తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతున్నాము. ఇక పట్టు పరిశ్రమ విషయమ్ములో ఎక్కడయినా 10,20,30 ఎకరములు ఉంటే అక్కడ చాలా ట్యుబ్బుండి వదులుతున్నారు. ఎందుకంటే యీ పట్టుకాయలు

వేడినీళ్ల లో నానవేసి తీసిన వెంటనే పట్టుకాయలు విచ్చి పురుగులు బయట పడతాయి. దానిని వెంటనే దారముగా చేయని పక్షములో ఆ కాయలు పాడయి పోతాయి. కాబట్టి ఎక్కడయితే పట్టు పరిశ్రమ ఉంటుందో అక్కడ యీ దారము తీసివేయుటకు మెషనరీని ఏర్పాటు చేయాలి. ఇక షుగర్ ఫ్యాక్టరీల విషయములో 80 లక్షలు షేర్ కాపిటల్ పెడితేనే గాని యీ మిల్లును ఏర్పాటు చేయమని అంటున్నారు.

(శ్రీ) జె. వెంగళరావు :—షేర్ కేపిటల్ కూడా కలెక్టు చేయకపోతే ఎలా? షేర్ కాపిటల్ కలెక్టు చేయాలి.

(శ్రీ) యం. నాగిరెడ్డి :—యీ షేర్ కేపిటల్ 20 లక్షలు కలెక్టు చేస్తే 30 లక్షలు, 30 లక్షలు కలెక్టు చేస్తే 40 లక్షలు యిలా పెరుగుతూ పోతోంది. చివరకు యిపుడు ఒక్కొక్క షుగర్ ఫ్యాక్టరీకి 80 లక్షలు షేర్ కాపిటల్ కావాలంటున్నారు. ఇక సిగరెట్ ఫ్యాక్టరీల విషయము చీఫ్ మినిష్టరుగారు తగు శ్రద్ధ తీసుకోవాలి. నడికూడి-బీబీ నగర్ రైల్వే లైను నిర్మించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫాక్టరీ విషయములో కూడా ఏర్పాటు చేయడానికి తగు శ్రద్ధ తీసుకోవాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

